# ప్రజాసాహితి

ISSN 0971-278X
జూలై 2012 సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక వెల: రూ. 10



వస్తాం! వస్తాం!
లెక్కలతోనే వస్తాం! అంచనాలతోనే వస్తాం
సమాధానంగానే వస్తాం
మా విప్లవానికి కన్నీళ్ళే ఆయుధం
శ్రమ పెట్టుబడిగా
జ్ఞానఖడ్గంతో వస్తాం
ప్రశ్నను కిరీటంగా ధరించి వస్తాం!
ఆలోచనే ఆచరణగా ఆరంభమౌతాం
మా వెలుతురు కిరణాల ముందు
మీ చీకటి కిరాతకాలు దాగలేవు!!

350

జనసాహితి

స్పందన : లక్ష్మింపేట దళితులపై ఊచకోత...ఖండన, కవితలు
కథలు : కోటీశ్వరుడు, బురదగుంట
పరిచయం: సి.వి. "ఆధునిక కులవ్యవస్థ"
సమీక్షలు: హనీఫ్ కథలు, కాంచనపల్లి కథలు

# దిష్టిబొమ్మ



దీర్ఘ కవిత

ఆకలి నన్ను కలవర పెడుతుంది
ఆకలి వెనుక దాక్కుని దోబూచులాడే
కనిపించని యుద్ధాలు కలవర పెడుతుంటాయి
యుద్ధాలిప్పుడు ఆకలిమీదో, దరిద్రంమీదో జరగవు.
అవి దేశాల నిస్సహాయతమీద
రొట్టెముక్కలా వాలి ఆకలి ప్రపంచాన్ని సృష్టిస్తాయి.
శాంతి సందేశం వల్లిస్తూ
నెత్తుటి చేతుల్తో ఎగరేసిన రెక్కల్లేని పావురం
రాత్రి విందులో కత్తివేటుకు తెగిపడింది
వేటాడే దృశ్యం ప్రపంచ శాంతి మాటున దాక్కుని మాయచేస్తుంది
సోమాలియా ఆకలి శిలువా !
నీ చేతిలో రొట్టెముక్కకు బదులు
తూటాలు నింపిందెవరు ?
శవాల గుట్టలై గుండెలు బాదుకుంటున్న రువాండా!
నిన్నో యుద్ధాన్ని చేసి ఆకలి కేకగా మార్చిందెవరు?
సాలెగూటిలో చిక్కిన బురుండీ ఆర్తనాదమా!
యుద్ధాలకు నెత్తురు తాగటం తప్ప పాలివ్వటం తెలీదు
కలలు కరిగి కన్నీరై
తండ్రెవరో తెలియని బిడ్డల్ని మోస్తున్న బోస్నియా !
యుద్ధాలు గర్భాదానాలు చెయ్యగలవని
నిన్ను చూశాకే తెల్సింది
వాడున్నాడే ఆ మాయల ఫకీరుగాడు
వాడు పుడుతూ పుడుతూనే
భద్రతా సమితి కవచకుండలాల్తో పుట్టి
ఐక్యరాజ్య సమితి గారడి సరంజామాలను వెంట తెచ్చుకున్నాడు
వాడు గోడల్ని కూల్చినంత సులభంగా
దేశాలను కూల్చి, జెండాలను కూల్చి
ప్రపంచ పోలీసై పహరా కాస్తాడు
మన చేతుల్తో మనల్నే చంపి
మానవ హక్కుల గురించి వల్లించగలడు.
ప్రచండ భయంకర మారణాయుధాల్ని వైట్‌హౌస్
పాతర్లనిండా నింపి
అణ్వస్త్ర నివారణోపాయాల దొంగజపం చెయ్యగలడు.
భద్రతా సమితి కుక్కల్ని ఉసిగొల్పి
శాంతి ఒప్పందాలతో గాయాలకు కట్లు కట్టగలడు.
ఎంత మోసపొయ్యాం మనం !
వాడు ఏడిస్తే ఏడ్చి
నవ్వితే నవ్వి
ఆడించినట్టల్లా ఆడి - అరెరే ఎంత మోసపొయ్యాం మనం!
సాలెగూటిలో చిక్కి పెనుగులాడుతున్న
తృతీయప్రపంచదేశాల మానవుడా !
ప్రపంచ పటం మీద కొత్త సూర్యుడు ఉదయిస్తున్నాడు
లే
దిష్టిబొమ్మ కట్టిన గంతలు విప్పుకో
దేశాలు పిడికిలై కొట్లాడుతున్న దృశ్యాల్ని చూపిస్తా
రా
క్యూబా చిటికెన వేలు పట్టుకో
నిన్నో విలుకాణ్ణి చేసి, వీరుణ్ణి చేసి
ఏడు సంద్రాలకవతల గురిచూసి కొట్టడం నేర్పుతాను
కొత్త చూపు కావాలిప్పుడు
భాష తనను తాను చీల్చుకుని
మౌనానికి, కన్నీళ్ళకి కొత్త వ్యక్తీకరణ నేర్పే
కొత్త గొంతు కావాలి
మార్కెట్ ఎకానమీలనుండి, డాలర్ల నుండి
దిష్టిబొమ్మల నుండి, యుద్ధాల నుండి
దేశాలను పునీతం చేసే ఏడవ రుతువు కావాలి
ఆకల్లేని, జాతుల్లేని, యుద్ధాల్లేని
కొత్త ప్రపంచం కావాలిప్పుడు, ప్రపంచ మానవుడు కావాలి
దేశ దేశాల రక్తసిక్త స్వప్నాలను
కన్నీళ్ళతో కడిగినవాడా
డెవిసన్ బుధూ !
ఏడ్చేవాడు ఏ దేశం వాడైతేనేం ?
ఆకలికి భాషతో పనిలేదు
అది పిడికిలెత్తి మాట్లాడుతుంది.
కనిపించని యుద్ధంలో ప్రాణాలు పణంపెట్టి
పోరాడుతున్న వీరుడా!
మనిషి నెత్తురు చిందిన చోటల్లా
కొత్త రుతువులు పుడుతున్నాయి
మంత్రదండం ఎత్తులన్నీ తిరగబడి
పులి మేక నోటికి చిక్కింది
జీ-సెవన్ దేశాల మంత్ర దండమా!
ఇంకా ముసుగులెందుకు ?
నీ గారడి కనికట్టు విద్యల చిక్కుముడుల్ని విప్పే
కొత్త మానవుడుదయించాడు
ఎప్పుడైతే డాలర్ సంక్షోభం
ప్రపంచపటం మీద దిష్టిబొమ్మల్ని నాటిందో
అప్పుడే యుద్ధ రహస్యం తెల్సిపోయింది
యుద్ధం మొదలెయ్యటమే వాడిపని,
ముగింపు మన చేతిలో రాసిపెట్టబడింది
మాయల ఫకీరు ప్రాణమిప్పుడు
ఏడు సంద్రాలకవతల చిలుకలో లేదు
అది తృతీయ ప్రపంచ దేశాల చేతికి చిక్కింది
రండి
ఆకలేసేవాళ్ళు, యుద్ధంలో గాయపడ్డ వాళ్ళంతా రండి.
చిలుక రెక్కల్ని విరిచి సంకెళ్ళు తెంచుకుందాం రండి.
దిష్టిబొమ్మల్ని రేపటి తరానికి ఆటబొమ్మలుగా అందించి
మంత్రదండాల్ని, డాలర్లను మళ్ళీ మొలకెత్తకుండా
ఆంగ్లోశాక్సన్ సమాధిలో శాశ్వతంగా పాతిపెట్టాలి
వీరులు ఇంద్రధనస్సుల్ని మోసుకొస్తున్నారు
కళ్ళకు కట్టిన జండాల గంతల్ని విప్పుకొని వీధుల్లోకి రండి
చిదిమేసిన పూలన్నీ వికసించి
వెయ్యి ఆలోచనలు సంఘర్షించి
వసంతకాల మేఘగర్జనల్ని మోసుకొస్తున్నాయి.
కూలిన ఇటుకలు బెర్లిన్‌గోడ పునాదుల్ని కౌగలించుకుని
మళ్ళీ పైకి లేస్తున్నాయి.
తూర్పుగాలి మనిషి కన్నీళ్ళు తుడిచి
లాంగ్‌మార్చ్‌కి రహదారులు నిర్మిస్తుంది
ఆకలిగొన్న దేశాలన్నీ యాంగ్సీ నదిలా పోటెత్తుతున్నాయి
రండి...
కెరటాలమై, తుపానులమై ఉప్పొంగుదాం.

(అయిపోయింది)

పి. విద్యాసాగర్

visit us @ www.prajaasaahithi.com

జనసాహితి ప్రచురణ

# ప్రజాసాహితి

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

సంపుటి : 35 సంచిక : 12 350 జులై, 2012

గౌరవ సంపాదకుడు
నిర్మలానంద

ప్రధాన సంపాదకుడు
**కొత్తపల్లి రవిబాబు**
సంచారవాణి: 9490196890
ravibabujs@yahoo.co.in

జనసాహితి ప్రధాన కార్యదర్శి చిరునామా:
**దివికుమార్,**
divikumar1949@yahoo.com
8/28, సిమెంటు ఫ్యాక్టరీ పోస్టాఫీసు వెనుక,
లోటస్ ల్యాండ్, కేదారేశ్వరపేట,
విజయవాడ-520 003
ఇల్లు: 0866-2538890 సెల్లు: 9440167891

రచనలు, పుస్తకాలు పంపవలసిన చిరునామా
**పి. ఎస్. నాగరాజు,**
సంపాదకుడు
7-15-17, న్యూ కాలనీ,
ప్రశాంతి విద్యానికేతన్ ఎదురుగా,
శ్రీకాకుళం-532001,
సంచారవాణి: 9441913829

| | |
|---|---|
| వ్యక్తులకు సం॥ చందా | రు. 120-00 |
| ఐదేళ్లకు | రు. 600-00 |
| పదేళ్ళకు | రు. 1000-00 |
| సంస్థలకు సం॥ చందా | రు. 200-00 |

చందాలు పంపవలసిన చిరునామా :
28-9-1, జలీల్‌వీధి,
అరండల్ పేట, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ-520002
ఫోన్: 98486 31604

**చందాలు, విరాళాలు**
మనియార్డరు, డి.డి.ల. ద్వారా పంపండి.
చిరునామా స్పష్టంగా తెలియ జేయాలి.
డి.డి.లపై 'ప్రజాసాహితి, విజయవాడ' అని రాయండి

ముఖచిత్రం : దళిత పోరాటం-చిత్రకారుడు : మోహన్
2వ అట్ట : దిష్టిబొమ్మ -12 (దీర్ఘకవిత), పి. విద్యాసాగర్
3వఅట్ట : ప్రకటన
4వఅట్ట : ప్రజాసాహితి భవనం, ప్రారంభోత్సవ ఆహ్వానం

| | | |
|---|---|---|
| ✦ సంపాదకీయం1 | : ముప్పైఐదేళ్ళు పూర్తిచేసుకున్న 'ప్రజాసాహితి' | 3 |
| ✦ సంపాదకీయం2 | : లక్ష్మింపేట దళితులపై ఊచకోత | 5 |
| ✦ కథలు | : కోటీశ్వరుడు - మాక్సిం గోర్కీ అనువాదం : శాంతసుందరి | 14 |
| | : బురదగుంట - సి.హెచ్. మధు | 29 |
| ✦ పరిచయ వ్యాసాలు | : సి.వి. రచన "ఆధునిక కులవ్యవస్థ"పై సమీక్ష-2- ఏ.ఎన్.నాగేశ్వరరావు | 7 |
| ✦ వ్యాసం | : బాలసాహిత్యం పిల్లలమనోవికాసాన్ని పెంచాలి-డా. నళిని | 16 |
| ✦ సమీక్షలు | : హనీఫ్ 'పడమటినీడ' కథలు - మండవ సుబ్బారావు | 21 |
| | కాంచనపల్లి చినవెంకట్రామారావు కథలు - మేరెడ్డి యాదగిరిరెడ్డి | 35 |
| ✦ సంభాషణం | : వైద్యం, విద్య ట్రేడ్‌యూనియనిజం - ప్రజాసాహితి | 44 |
| ✦ కవితలు | : తమ్మినేని అక్కిరాజు(13), సడ్లపల్లె చిదంబరరెడ్డి (31), మల్లారెడ్డి మురళీమోహన్(37) ఒద్దుల రవిశేఖర్ (40), శిఖాఆకాశ్(42), పి.ఎస్. నాగరాజు(43), , ఛాయరాజ్(45), | |
| ✦ పాట | : జనజ్వాల, గూడ అంజయ్య | 43 |
| ✦ స్పందన | : శ్రీశ్రీ ఇరవైతొమ్మిదో వర్ధంతి సాక్షిగా - దివికుమార్ | 26 |
| ✦ ధారావాహికలు | : పాశ్చాత్య సాహిత్య పరిచయం-24 'హతార్న్'..పో | |
| | రచన: అప్టన్ సింక్లెర్ అనువాదం: ముక్తవరం పార్థసారధి | 27 |
| | అనువాద నవల : హిరోషిమా- | |
| | రచన: రోమన్ కిమ్-అను : కొడవటిగంటి కుటుంబరావు | 19 |
| ✦ ఇతరభాషల్లోసాహిత్యం | : జర్మనీ రచయిత గంటర్‌గ్రాస్ | 38 |
| ✦ శీర్షికలు | : సాహిత్య పత్రికల ప్రారంభ సంపాదకీయాలు - 29 'వెల్లువ' | 36 |
| | : బాలసాహితి: -'కొత్తపల్లి' మాసపత్రిక, డి. నటరాజ్, బి. గణేష్ | 24,25 |
| | : మన తెలుగును రక్షించుకుందాం | |
| | భాషగురించి పుస్తకాలు | 33 |
| | : ముప్పైఏళ్ళ క్రితం ప్రజాసాహితి | 15 |
| | : ఉత్తరం | 45 |
| | : చైతన్యవాహిని | 46 |
| | : ఈ పుస్తకాలు అందాయి | 47 |
| | : కరపత్రాలు కదిలే చరిత్ర -ప్రభుత్వ పాఠశాలలు రక్షించుకుందాం! | 32 |
| ✦ నివాళి | : ఫోటోగ్రాఫర్ సునీల్ జెనా - మెక్సికో రచయిత కార్లోస్ | 39 |
| ✦ ప్రకటన | : రచయితల కళాకారుల ప్రజాస్వామ్యవాదుల ప్రకటన | 41 |
| | : ప్రజాసాహితి భవన నిధికి విజ్ఞప్తి | 2 |
| ✦ మనవి | : చందాదారులకు | 28 |
| ✦ అక్షరనివాళి | : భూషణం - సింగంపల్లి అశోక్‌కుమార్ | 48 |

డి.టి.పి., కవర్ కలర్ డిజైన్ : ప్రగతి గ్రాఫిక్స్, విజయవాడ

# సంపాదకీయం-1 ముప్పైఐదేళ్ళు పూర్తిచేసుకున్న ప్రజాసాహితి

ఈ సంచికతో 'ప్రజాసాహితి'కి 35ఏళ్ళు పూర్తవుతాయి. ఇది 350వ సంచిక. అంటే సంవత్సరానికి సరాసరి 10 సంచికలు వెలువరించినట్టు. రెండు మూడు నెలలకు కలిపి ఒకే ప్రత్యేక సంచికగా వెలువడినవి 40కి పైమాటే! ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా, నిర్వహణాపరమైన కఠిన పరీక్షలను ఎదుర్కొన్నా, ఆర్థిక ఒత్తిడులకు గురయినా... 35 ఏళ్ళుగా మొక్కవోని కఠోరదీక్షతో, లక్ష్యసాధనవైపు ఏకాగ్రతతో, నిబద్ధతతో, అంకితభావంతో కృషిచేసినందువల్లే 'ప్రజాసాహితి' నిలువగలిగింది. నడవగలిగింది. తనదంటూవొక విశిష్టస్థానాన్నీ గుర్తింపునీ పొందగలిగింది.

ఈ 35ఏళ్ళలో ఎన్నో సాహిత్య పత్రికలు పుట్టాయి. అయితే అవి ఎందుకు కొనసాగలేకపోయాయో పరిశోధిస్తే తలావొక కథ వినిపిస్తాయి. ఆ యిబ్బందులన్నీ 'ప్రజాసాహితి' కూడా ఎదుర్కొన్నదే! వాటిని అధిగమించి నడిపించడటంలోనే 'ప్రజాసాహితి' విజయరహస్యం దాగివుంది. చాలా పత్రికలను వ్యక్తులు నడుపుతారు.'ప్రజాసాహితి' అలాకాదు. "జనసాహితి" నిర్వహణలో వెలువడుతున్న పత్రిక యిది. సంస్థాగతమైన ఒడుదుడుకులు, ఒత్తిడులు, ఆంతరంగిక సంఘర్షణలు, క్షణిక ప్రయోజనాలకై భవిష్యత్తుని కాలరాచుకునే ఉద్రేకాలు, తమ కీర్తి ప్రతిష్టలకు వాహకం కాకుంటే 'ఛూ నా బొడ్డుం పాలు' అనుకునే తత్వాలు, సమష్టి - వ్యక్తి ప్రయోజనాలనడుమ తీవ్రవైరుధ్యాలు - ఇవన్నీ సంస్థాగతమైన కృషిలో ఎదుర్కొనే కొన్ని ధోరణులు మాత్రమే. వీటితో తలపడాలి. సమన్వయించుకోవాలి. సంస్థ నిలకడతనంమీదే పత్రిక ఆధారపడి వుంటుంది. ఉద్యమనిర్మాణ దృష్టి లేనివారు 'ప్రజాసాహితి' పత్రికను మాత్రమే చూసి, "జనసాహితి" సంస్థను పట్టించుకోరు.

జనసాహితి సంస్థ భూస్వామ్య వ్యతిరేకమైన ప్రజాస్వామిక సంస్కృతిని, సామ్రాజ్యవాద వ్యతిరేకమైన జాతీయ సంస్కృతిని, మతతత్త్వ వ్యతిరేకమైన లౌకికవాద శాస్త్రీయ సంస్కృతినీ సాధించడానికి ఏర్పడింది. ఈ నూతన ప్రజాస్వామ్య సంస్కృతి భారత సామాజిక విప్లవంతో ముడివడి వున్నది కనుక ప్రజలలో భావవిప్లవ చైతన్యాన్ని రగిలించడానికి సాహిత్యోద్యమరూపాలలో మేము కృషి చేస్తున్నాము. ఇది జనసాహితితోనే మొదలైనది కాదు. 75 సం॥ల క్రితమే (1936) ప్రారంభమైన అభ్యుదయ రచయితల కృషికి ఇది కొనసాగింపు. సాహిత్య, సామాజిక దృక్పథంలో మితవాద, అతివాద ధోరణులకు వ్యతిరేకంగా నిలిచే ప్రజావిప్లవాశయంగల ప్రజాస్వామిక రచయితల వేదిక-జనసాహితి.

1977 ఆగష్టులో రంగనాయకమ్మగారు 'ప్రజాసాహితి'ని ప్రారంభించినప్పటికే "జనసాహితి" ఏర్పాటుకి సంస్థాగత నిర్మాణ ప్రయత్నాలు జరిగాయి. ఎమర్జెన్సీ విధింపుకి 3రోజులముందు (22.6.1975)న గుంటూరు పట్టణంలో రాష్ట్రస్థాయి సాహిత్య ప్రతినిధుల సమావేశం జరిగింది. 'జనసాహితి' చిత్తుప్రణాళికను చర్చించి ఆమోదించిన మేలుప్రణాళికతో అదే సంవత్సరం ఆగష్టునెలలో మహాసభను నిర్వహించి ప్రణాళికాబద్ధమైన,నిర్మాణయుతమైన కృషికి మార్గదర్శకాలు రూపొందించుకోవాలనుకున్నాం. అత్యవసర పరిస్థితి విధించిన కారణాన మహాసభ జరుగలేదు. అత్యవసర పరిస్థితి తొలగిపోయిన కొద్ది నెలల్లోనే గుంటూరులో చర్చించి ఆమోదించిన ప్రణాళిక వెలుగులో 'ప్రజాసాహితి' పత్రిక ప్రారంభమైంది. కొన్ని సాంకేతికాలను పక్కనపెడితే 'ప్రజాసాహితి' పత్రిక పుట్టుకనుండి జనసాహితి సంస్థతో ముడివడినదే! 1978 ఆగష్టులో జనసాహితి సంస్థ తొలిమహాసభ జరగటం, 'ప్రజాసాహితి' నిర్వహణను క్రమక్రమంగా, 22 సంచికలు తర్వాత పూర్తిగా, జనసాహితికి రంగనాయకమ్మగారు బదలాయించటంలాంటివన్నీ సాంకేతిక ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ మాత్రమే.

ఔత్సాహిక రచయితలు చాలామంది. సాహితీమిత్రులుగా ఏర్పడి చాలా కొద్దిరోజుల్లోనే "ఎవరికి వారే యమునా తీరే" అవటం మన అనుభవంలోవుంది. కేవలం అత్యుత్సాహం మాత్రమే ఒక సంస్థను,ఒక పత్రికను బతికించలేదని చాలామందికి తెలీదు. ప్రత్యామ్నాయ సంస్థలు సజీవంగా, నిలకడగా నిరంతరాయంగా కొనసాగాలంటే (1) సిద్ధాంత అవగాహనతో కూడిన ప్రాపంచిక - సామాజిక ప్రజాదృక్పథం (2) నిరంతరాయ ఉద్యమకార్యకలాపాలలో (పత్రికనడపటం ఒకటి మాత్రమే) నిమగ్నమవటం (3) పటిష్టమైన అంకితభావంకలిగిన, సమష్టి ప్రయోజనాలకు లోబడివుండే నిబద్ధతగల కార్యకర్తలతో కూడిన నిర్మాణం అవసరం.

ఈ 35 ఏళ్ళ చరిత్రలో 20 ఏళ్ళ క్రితం మనదేశ ప్రజలపై దాడిచేసిన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఒక విపత్కర ఘటన. అనేకమంది ప్రజాపక్షపు మేధావుల్ని యిది తన ఉక్కు కబంధ హస్తాలతో బంధించింది. చెప్పకోదగినంతమందిని గందరగోళ పరిచింది. ఉద్యమాలను, సంస్థలను చీల్చి చింకి పాతరేసింది. పోస్టుమాడర్నిజం (ఆధునికానంతరవాదం) అనే తునకల సిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ ఫ్రాగ్మేంటేషన్) ప్రవేశపెట్టింది. సామ్రాజ్యవాద శక్తుల్ని వారి దళారీలను ఎదుర్కోవాల్సిన ప్రజారాసులను సంఘటితం కానివ్వకుండా చీలికలు పీలికలు గావించింది. తనదైన ఉద్యమరూపాల్ని, నిర్మాణాల్ని (ఎన్.జి.వోలను) ప్రోత్సహించింది. దీని దుష్ఫలితాల ప్రభావం చిన్నది కాదు. సోవియట్‌యూనియన్ కూలిపోవటం, అమెరికా సామ్రాజ్యవాదానికి ప్రపంచంలో ముఖ్యంగా భారతదేశంలో నల్లేరుమీద బండి నడక లాంటి పరిస్థితి ఏర్పడటం మేధోవర్గం, సాహిత్యోపజీవులపై కలిగించిన వ్యతిరేక ప్రభావాలు జరిపిన విచ్ఛిన్నాలు పలురకాలుగా సాగాయి ఏది ఏమయినా నిరంతరాయంగా భావజాల రంగంలోకి ప్రవేశిస్తున్న ప్రజావ్యతిరేక ధోరణుల పట్ల తగు అప్రమత్తతతో వుంటూ, ఎడాపెడా వాదనలకు దిగకుండా, ఉద్యమ మిత్రులతో సంయమనంతో వ్యవహరించే సరళి 'ప్రజాసాహితి'ది.

గతంలో జనసాహితి నిర్మాణపరమైన సంక్షోభాలను వెనువెంటనే (1980-81లలో) రెండుసార్లు ఎదుర్కొన్నప్పటికీ పోస్టుమాడర్నిజం అనేది బాహ్యశత్రువు చేసిన తీవ్రమైన మెరుపుదాడి. దీని ప్రభావానికి గురయిన ఆంతరంగిక సాహిత్య శ్రేణులతో సంఘర్షణ పడుతూనే బాహ్యశక్తుల దాడులను తిప్పికొడుతూ సంస్థాగతంగా, 'ప్రజాసాహితి' నిలదొక్కుకోవటం పత్రిక చరిత్రలో ఒక మూలమలుపు.

"జనసాహితి" సభ్యులకు మార్క్సిజం అంగీకరించితీరాలనే నిబంధనలేదు. జాతీయ,ప్రజాస్వామిక సంస్కృతీ నిర్మాణానికి శాస్త్రీయ,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=973**

*** * ***

**Read other issues of Praja Sahiti Magazine@**

**http://kinige.com/kbrowse.php?via=author&id=58**